


19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

మంగళవారం 4 నవంబర్ 2025 పేజీలు 8


## మహిళల సుసంపన్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో మహిళా కాంగ్రెస్ సమావేశం
- హాజరైన ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, వి. హనుమంతరావు, ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు, జాన్సి రెడ్డి






జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: మహిళల జీవితాల్లో వెలుగులు నింపడం, వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం సాయంత్రం యూసుఫ్‌గూడలో నిర్వహించిన మహిళా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, వి. హనుమంతరావు, ఎమ్మెల్యే యశశ్వని రెడ్డి, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు, జాన్సి రెడ్డి తో పాటు ఆయన ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. మహిళా పక్షపాత ప్రభుత్వం %-% ఉత్తమ్ కుమార్ రెడ్డిఇది మహిళా పక్షపాత ప్రభుత్వం. మహిళా సంఘాలను బలపరచడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన సంకల్పం," అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

మిగతా 2లో

## భవిష్యత్తులో ఉద్యమాలను అణచివేసేందుకే బీసీలపై కేసులు

- 350 మందిపై పెట్టిన కేసులు ఉపసంహరించుకోవాలి
- 42 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలకు పోవాలి
- రాజ్యాంగ సవరణ చేయాలి
- రిజర్వేషన్ల పోరాటం ప్రజా ఉద్యమంగా మారాలి
- కాంగ్రెస్ పార్లమెంటును స్తంభింప చేయాలి
- జేపసీలో ఏర్పాటు, నిరాహార దీక్షలు, నిరసనలు రాష్ట్ర వ్యాప్తంగా జరగాలి
- బీసీ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బీసీ ఉద్యమాలను అణిచివేసేందుకే బీసీ నేతలు పై రాష్ట్ర ప్రభుత్వం కేసులు పెడుతుందని, 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలు జరిగే ప్రసక్తి లేదని బీసీ జాక్ చైర్మన్ రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య అన్నారు. సోమవారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎత్తిరి భీమ్ రాజ్ అధ్యక్షతన జరిగిన బీసీ కుల సంఘాలు, బీసీ సంఘాల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేశం తో కలిసి ఆర్ కృష్ణయ్య మాట్లాడారు. ఓట్ల చోరీ పేరిట ఇండియా కూటమి పార్లమెంటులో 30 రోజులు ఆందోళన చేపట్టింది కానీ బిసి రిజర్వేషన్ల కోసం రెండు రోజులు కూడా ఆందోళనలు చేపట్టలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో బలమైన న్యాయవాదులను పెట్టి రిజర్వేషన్ల బిల్లుపై వాదించాలని కోరారు. ఉద్యమాలకు అందరూ సిద్ధంగా ఉండాలని అన్నారు. నేపాల్ శ్రీలంక తర్వాత తిరుగుబాటు జరిగితే కానీ రిజర్వేషన్లు రావని సూచించారు. రిజర్వేషన్ల పోరాటం ప్రజా ఉద్యమంగా రూపాంతరం చెందాలని చెప్పారు. గడిచిన బందులో 350 మంది బీసీ నేతలపై కేసులు పెట్టి వేధిస్తే వెనకడుగు వేస్తామనుకోవడం ప్రభుత్వ భ్రమ అవుతుందని అన్నారు. బీసీ జేఏసీని జిల్లా నియోజకవర్గ స్థాయి %శ్రీశీ% విస్తరించి నిరాహార దీక్షలు నిరసనలు జరపాలని కోరారు. రిజర్వేషన్ల అమలు కోర్టుల ద్వారా కాకుంటే రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. బీసీ నేతల పై పెట్టిన కేసులు రాష్ట్ర ప్రభుత్వం భేషరతుగా ఉపసంహరించుకోవాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ నేతలు కిషోర్ యాదవ్ , బోయ గోపి, నరేష్, మోడీ రాందేవ్ ,నిఖిల్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా రంగాలకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తాం

జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః క్రీడా రంగాలకు అత్యంత ప్రాధాన్యతను కల్పిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో క్రీడాకారుడు మాస్టర్ రామును జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్-2022లో కాంస్య పతకంను,34వ సౌత్ జోన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్-2023,35వ సౌత్ జోన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్-2024లో బంగారు పతకాన్ని (పెంటాథ్లాన్) సాధించడం జరిగిందన్నారు. జాతీయ స్థాయిలో జరిగిన 40వ జూనియర్ నేషనల్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్-2025 లలో పాల్గొనడం జరిగిందన్నారు. అతని విజయాలను అభినందిస్తున్నట్లు, జాతీయ,అంతర్జాతీయ స్థాయిల్లో మరెన్నో పతకాలు సాధించాలని, తెలంగాణ రాష్ట్రం దేశానికి మరింత కీర్తి,ప్రతిష్టలను తీసుకురావాలంటూ ప్రత్యేకంగా క్రీడాకారుడిని అభినందించి,శుభకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి ఎన్. సుధాకర్‌రావు,కోచ్ జి. రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## యువతకు ప్రజాసేవ చేసే భావన రావాలి

యువ ఉత్సవ్‌లో ఎస్కీ డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): యువ్ ఉత్సవ్ ఒక వేడుక కాదు, ఇది ప్రతిభను ప్రదర్శించే, ఆలోచనలను పంచుకునే వేదికగా భావించాలి, రేపటి భారత ఆవిష్కర్తలుగా, మార్గదర్శకులుగా పనిచేయాల్సిన అవసరం వుందని అసోసియేషన్ ఆఫ్ మేనేజిమెంట్ డెవలప్మెంట్ ఇనిస్టిట్యూషన్స్ ఇన్ సౌత్ ఆసియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి. రామకృష్ణ అన్నారు. గచ్చిబౌలి లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా స్కూల్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ ఏర్పాటు చేసిన రెండు రోజుల యువ ఉత్సవ్ ను కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు తో కలిసి రామకృష్ణ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. సోమా,మంగళవారాల్లో జరిగే ఈ ఉత్సవానికి వివిధ కాలేజీలనుండి సుమారు మూడు వందల మంది హాజరైనారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ. .. తాను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా పనిచేస్తుస్తున్న సంస్థ సార్క్ దేశాలైన ఆఫ్గనిస్తాన్, బాంగ్లాదేశ్, భూటాన్, ఇండియా మాల్దీవ్స్, నేపాల్, పాకిస్తాన్, శ్రీలంక దేశాల పరిధులకు సంబంధించిందని, బిజినెస్ స్కూల్స్, వ్యాపార నాయకులు, పాలసీ మేకర్స్ మధ్య భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ

మిగతా 2లో

# యువతకు ప్రజాసేవ చేసే భావన రావాలి

**మొదటి పేజీ తరువాయి :**
మేనేజ్‌మెంట్ విద్యా నాణ్యతను పెంపొందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నందున అన్ని దేశాల్లోని యువతను తాను చూశానని, సార్క్ దేశాల్లోని యువతకు భారతదేశ యువతకు చాలా వ్యత్యాసముందన్నారు.భారత్ లోని యువత ఆవిష్కర్తలుగా, మార్పును కోరుకునే సృష్టికర్తలన్నారు. యువతలో దాగిన శక్తి, సృజనాత్మకత, సంకల్పం దేశాభివృద్ధి కోసం ఉండాలన్నారు. ఎస్పీజీఎస్ పీజీ డిప్లొమా ఇన్ జనరల్ మేనేజిమెంట్, ఇన్ఫ్రా స్ట్రక్చర్ మేనేజిమెంట్ ఎంబీఏ కోర్సులకు సమానమని, రేపటి ప్రపంచ అవసరాలకు బిజినెస్ మేనేజిమెంట్ అభ్యర్థుల అవసరం బాగా ఉందన్నారు. సమావేశంలో ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ అఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు మాట్లాడుతూ... యువత మేధస్సుకు పనికల్పిస్తే మహా అద్భుతమైన ఆవిష్కరణలకు చోటు దొరుకుందన్నారు. నిజాయితీని కోల్పోకుండా నిబద్ధతతో పనిచేయడం యువత నేర్చుకోవాలన్నారు. డ్రోన్ టెక్నాలజీ, స్కై రూట్ ఏరోస్పేస్, అర్బన్ కిసాన్, బ్లైండ్ ఐ ఆవిష్కరణలు హైదరాబాద్ యువతకు బాగా పేరుతెచ్చాయన్నారు. నాయకత్వం అంటే పదవి అధికారం కాదు, బాధ్యత వహించడం, సమస్యలను పరిష్కరించడం, ప్రజలకు సేవ చేయడం యువతలో రావాలన్నారు యువ ఉత్సవ్ ప్రాధాన్యతను కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. అశోక్ వివరించారు. రెండు రోజుల ఈవెంట్ లో బిజినెస్ క్విజ్, జస్ట్ ఏ మినట్, బెస్ట్ మేనేజర్, స్పాట్ చిత్రాంకన్, ర్యాంప్ పరిభ్రమణ, ట్రెజర్ హంట్ తదితరమైనవి ఉంటాయన్నారు. విద్యార్థుల్లో ఉత్సహం, వారి మేధస్సుకు పనిపెట్టే అనేక కార్యక్రమాలతో రేపటి జీవితంలో వారు నిలదొక్కుకునే విధంగా విద్యార్థులకు మోటివేషన్ ఇస్తున్నామన్నారు. ఇటీవలే భారత ప్రధాని సమక్షంలో కూచిపూడి నాట్య ప్రదర్శన ఇచ్చిన తెలుగు యూనివర్సిటీ కూచిపూడి నాట్య కళాకారిణి మేఘ నాట్య ప్రదర్శనతో ప్రారంభమైన యువ ఉత్సవం రేపు కూడా ఉంటుంది. సమావేశంలో అధికారులు ఎస్. లక్ష్మి కాంత రావు, డాక్టర్ పి రాజారావు, వివిధ హెడ్స్ ఆఫ్ ది డిపార్టుమెంట్స్, కాలేజ్ స్టాఫ్ అలిగ రాజు, డాక్టర్ సింధు, డాక్టర్ రాజేశ్వరి, ఛాయా పద్మ కుమారి, దాసరి మురళి, రమావత్ కిషన్, రఘువీరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తుల మృత దేహాలను స్వాధీనం చేసుకున్న నాంపల్లి పోలీసులు





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తుల మృతదేహాలను నాంపల్లి పోలీసులు స్వాధీనం చేసుకుని,పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా మార్చ్యురిలో భద్రపరిచి నట్లు నాంపల్లి ఇన్‌స్పెక్టర్ కె. నారాయణరెడ్డి తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి....గత నెల 31వ తేదిన మధ్యాహ్నం మూడు గంటల ప్రాంత ంలో నాంపల్లి రైల్వే స్టేషన్ ఏదురుగా ఓ గురు తతెలియని వ్యక్తి శవం పడి ఉన్నట్లు తమ పోలీసులకు తగిన సమాచారం లభించిందని,వెంటనే తమ పోలీసులు అక్కడికివెళ్ళి పంచ నావ నాచే సి,వృత దే హాన్ని స్వాధీనం చేసుకుని,పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా మార్చ్యురికి తరలించినట్లు ఆయన తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తి ఆచూకి తెలిసినవారు నేరుగా నాంపల్లి పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి, ఫోన్ 8712660170 అనే నెంబర్‌కు తగిన సమాచారంను అందజేయాలని ఆయన కోరారు. ఈ కేసును ఎస్.ఐ. కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నారు. **మరో కేసులో......** నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నాంపల్లి రైల్వే స్టేషన్ ఏదురుగానున్న ఖుర్షీద్ జాహి మజీద్ సమీపంలో గత నెల 30వ తేదిన సాయంత్రం ఆరు గంటలకు ఓ గుర్తు తెలియని వ్యక్తి శవం పడి ఉన్నట్లు స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు తమ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని,శవానికి పంచనామాచేసి,శవాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా మార్చ్యురిలో భద్రపరిచినట్లు నాంపల్లి ఇన్‌స్పెక్టర్ కె. నారాయణరెడ్డి తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తి ఆచూకి తెలిసినవారు నేరుగా నాంపల్లి పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి, ఫోన్ 8712660170 అనే నెంబర్‌కు తగిన సమాచారంను అందజేయాలని ఆయన కోరారు. ఈ కేసును ఎస్.ఐ. కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నారు.

# ‘ఇండియా జాయ్ 2025’లో ఐఐసీటీ ప్రత్యేక ఆకర్షణ

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైటెక్స్ కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన ‘ఇండియా జాయ్ 2025’లో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీస్ (ఐఐసీటీ) ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ప్రదర్శనలో సందర్శకులు యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్ (వీఎఫ్ఎక్స్), గేమ్ డిజైన్, ఎక్స్టెండెడ్ రియాలిటీ (ఎక్స్ఆర్) వంటి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీస్ (ఐఐసీటీ) అందిస్తున్న అగ్రశ్రేణి కోర్సుల గురించి ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. గేమింగ్, యానిమేషన్ రంగాల్లో కెరీర్ నిర్మించాలనుకునే వారికి ఐఐసీటీ బూత్ ఎస్2 ప్రధానాకర్షణగా నిలిచింది. ఈ రెండు రోజులలో తమ ప్రముఖ కోర్సులను ప్రదర్శించింది. వీటిలో యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్ (వీఎఫ్ఎక్స్), గేమ్ డిజైన్, ఎక్స్టెండెడ్ రియాలిటీ (ఎక్స్ఆర్) ఉన్నాయి. ఇవి వేగంగా విస్తరిస్తున్న ఏవీజీసీ-ఎక్స్ఆర్ పరిశ్రమలో తాజా అవకాశాలు, కెరీర్ మార్గాలపై అవగాహన కల్పించాయి. ఈ సందర్భంలో ప్రత్యేక స్కాలర్షిప్ అవకాశాలను కూడా ప్రకటించింది, ఇది కొత్తగా ప్రవేశం కోరుతున్న విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచే అవకాశం ఉంది. ఈ ఈవెంట్లో ఈ బూత్లో నేరుగా అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులకు అదనంగా పది శాతం స్కాలర్షిప్ ఇవ్వబడింది. దీంతో మొత్తం స్కాలర్షిప్ 35 శాతం వరకు ఉంటుంది. డిజిటల్ మీడియా, టెక్నాలజీ రంగాల్లో ప్రొఫెషనల్ ఎడ్యుకేషన్ ప్రారంభించాలనుకునే యువత దీనిపై ఉత్సాహంగా స్పందించింది. ఈ బూత్లో ఇంటరాక్టివ్ గేమింగ్, క్రియేటివ్ కార్యక్రమాలు కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా బీట్ సెబర్ కాంటెస్ట్ ఇది రిథమ్, వీఆర్ గేమింగ్ నైపుణ్యాలను ప్రదర్శించే పోటీ, ఫోన్ ఫొటోగ్రఫీ కాంటెస్ట్ ఇది ఈవెంట్లోని ఉత్తేజకర క్షణాలను కెమెరాలో బంధించే పోటీ. ఈ పోటీల్లో గెలిచిన వారికి ఐఐసీటీ నుంచి ప్రత్యేక గిఫ్ట్ హ్యాంపర్లు బహుమతిగా అందించారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీస్ ఈ సంవత్సరం మొదటి బాచ్ను




ప్రారంభించింది, దీనిలో ప్రపంచ డిజిటల్ పరిశ్రమలో మారుతున్న అవసరాలను ప్రతిబింబించే అత్యాధునిక కోర్సులు అందిస్తున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న ముఖ్య కోర్సుల్లో మీడియా టెక్ వర్క్ఫ్లో స్పెషలైజేషన్ (6 నెలలు) – మీడియా ప్రొడక్షన్ నుంచి పోస్ట్-ప్రొడక్షన్ వరకు మొత్తం ప్రక్రియపై ప్రాక్టికల్ శిక్షణ అందించే కోర్సు, సర్టిఫికెట్ ప్రోగ్రామ్ ఇన్ ఎన్విరాన్మెంట్ ఆర్ట్ ఫర్ వీడియో గేమ్స్ (6 నెలలు)- వీడియో గేమ్ ప్రపంచంలో ఉపయోగించే దృశ్య రూపకల్పన, సాంకేతిక నైపుణ్యాలు అభివృద్ధి చేసేందుకు రూపొందించిన కార్యక్రమం, ఏఐ పవర్డ్ ఏవీజీసీ కోర్స్ (ఒక నెల) – యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్ రంగాల్లో కృత్రిమ మేధ ప్రభావం, వినియోగంపై శిక్షణ అందించే ఇంటెన్సివ్ ప్రోగ్రామ్. ఈ కోర్సులు యువతకు రేపటి డిజిటల్ క్రియేటివ్ పరిశ్రమలో మంచి కెరీర్ అవకాశాలకు సహకరిస్తాయి.

ఎన్ టీ ఆర్ స్టేడియం లో దీపోత్సవం వైభవంగా జరిగింది. వేద పారాయణం జరిగింది.డా.మైలవరపు శ్రీనివాసరావు ప్రవచనం అందించారు.కాశీ విశ్వనాధుని కి బిల్వార్చన నిర్వహించారు భక్తులతో స్టేడియంలొ సందడి నెలకొంది.: ముషీరాబాద్ మేజర్ న్యూస్



# మహిళల సుసంపన్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి :**మహిళా సంఘాలకు పెట్రోల్, డీజిల్ బంక్‌లు, సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు కేటాయించడమే కాకుండా, ఇందిరమ్మ క్యాంటీన్ల నిర్వహణ బాధ్యత కూడా మహిళా సంఘాలకే అప్పగించామని తెలిపారు. అదనంగా, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ కుట్టే బాధ్యతను మహిళా సంఘాలకు అప్పగించామని చెప్పారు.మహిళా సంఘాలకు భీమా, వడ్డీ రహిత రుణాలుపదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మహిళా సమభావన సంఘాలు నిర్లక్ష్యానికి గురయ్యాయి. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వాటికి మళ్లీ ఆత్మవిశ్వాసం నింపుతోంది," అని మంత్రి పేర్కొన్నారు. మొట్టమొదటిసారిగా మహిళా సంఘాలకు భీమా వసతి కల్పించామని, సంఘ సభ్యురాలు ప్రమాదవశాత్తు మరణిస్తే అప్పు భీమా ద్వారా చెల్లింపు జరుగుతుందని చెప్పారు. మరణించిన సభ్యురాలి కుటుంబ సభ్యులకు ?10 లక్షల పరిహారం ఇవ్వబడుతుందని తెలిపారు. అదనంగా, మహిళా సంఘాల రుణాలపై వడ్డీని ప్రభుత్వం చెల్లించే విధానం ప్రారంభించామని వెల్లడించారు. ప్రతి జిల్లా కేంద్రంలో మహిళా సంఘాల వెసులుబాటుకోసం ?5 కోట్లతో ప్రత్యేక భవనాలు నిర్మిస్తున్నాం అన్నారు.తెల్ల రేషన్ కార్డులు %-% నిరుపేదలకు న్యాయం పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అర్హులైన నిరుపేదలకు తెల్ల రేషన్ కార్డులు ఇవ్వలేదు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనే 40 వేల తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేశాం, అని అన్నారు. అదే విధంగా, రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి 6 కిలోల నాణ్యమైన సన్నబియ్యం ఉచితంగా,?500కు గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేస్తున్నామని చెప్పారు. మహిళల పాత్రతోనే విజయం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం తథ్యం. సర్వేలన్నీ హస్తం వైపే చూపుతున్నాయి. ప్రతీ మహిళా ఓటరు ఈ విజయానికి భాగస్వామి కావాలి," అని ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, వి. హనుమంతరావు, ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, కార్పొరేషన్ చైర్మన్ బంద్రు శోభారాణి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు, జాన్సి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్పలకు అన్న ప్రసాదం

## జహిరాబాద్ ఎంపీ సురేష్ శెట్కా, మాజీ మేయర్ బాబా ఫసియుద్దీన్



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : అయ్యప్ప స్వామి మహాదీక్ష కాలం ప్రారంభమవడంతో మాలాధారణ చేసిన స్వాములకు ఉపశమనం, ఆధ్యాత్మిక శక్తిని అందించేందుకు సమాజ సేవకులు పలు చోట్ల బిక్షా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తారు అందులో భాగంగా బోరబండ సైట్-2లో శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్న ప్రసాద కార్యక్రమం నిత్యం జరుగుతుంది. సోమవారం అన్న ప్రసాద కార్యక్రమంలో జహిరాబాద్ ఎంపి సురేష్ శెట్కార్‌తో కలిసి మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్, ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మణ్‌గౌడ్‌లతో కలిసి స్వామిలకు అన్నప్రసాదం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా బాబా ఫసియుద్దీన్ మాట్లాడుతూ అయ్యప్ప స్వాముల అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొనడం నాకు అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మణ్‌గౌడ్ జహిరాబాద్ ఎంపీ సురేష్ శెట్కా, మాజీ మేయర్ బాబా ఫసియుద్దీన్‌లను శాలువాతో ఘనంగా సన్మానించారు.



# జూబ్లీహిల్స్‌లో బిజెపి ప్రచార హెూరు

## కిషన్ రెడ్డి, దీపక్ రెడ్డి జంటగా పెంచిన హిట్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో బిజెపి దూసుకెళ్తోందని పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకీ పెరుగుతున్న ప్రచార వేగంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండో స్థానానికి తలపడుతున్నట్లు రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. బైక్ ర్యాలీతో బిజెపి బలప్రదర్శనసోమవారం నాగార్జున కమ్యూనిటీ హాల్, నాగార్జున నగర్ కాలనీ నుండి బిజెపి భారీ బైక్ ర్యాలీ నిర్వహించింది. కార్యక్రమానికి కేంద్రమంత్రి, సికింద్రాబాద్ ఎంపీ జీ. కిషన్ రెడ్డి, బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి, తెలంగాణ బిజెపి ప్రధాన కార్యదర్శి గౌతవ్ రావు హాజరయ్యారు. ర్యాలీ నాగార్జున కాలనీ నుంచి శ్రీనగర్ కాలనీ, శ్రీకృష్ణానగర్, బోరబండ వరకు సాగింది. కిషన్ రెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నా ఎంపీ నియోజకవర్గంలో భాగం. కేంద్రం నుంచి రోడ్లు, డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు వంటి మౌలిక సదుపాయాలకు నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. కమలం గుర్తుకు ఓటు వేసి దీపక్ రెడ్డిని గెలిపించండని అన్నారు. **మార్నింగ్ వాక్ ప్రచారం %–% పార్కుల్లో ప్రజలతో మమేకం** .ఉదయం కృష్ణకాంత్ పార్క్‌లో కిషన్ రెడ్డి మార్నింగ్ వాక్ క్యాంపెయిన్ నిర్వహించారు. యూసుఫ్‌గూడ ప్రాంత ప్రజలతో, వాకర్లతో మాట్లాడి స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. సీనియర్ సిటిజన్ల నుంచి యువత వరకు అందరూ ఆయనతో సెల్ఫీలు తీసుకుంటూ, ఉత్సాహంగా స్పందించారు. ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎఐఎంఐఎం పార్టీల మోసాలను గుర్తించారు. బిజెపి మాత్రమే అభివృద్ధి చేస్తుందని నమ్మకం పెరిగింది,"అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

**వర్షంలోనూ ఆగని ప్రచారం %–% మాస్ క్యాంపెయినింగ్‌కు స్పందన**

వర్షం కురుస్తున్నా, కిషన్ రెడ్డి నేతృత్వంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు యెల్లారెడ్డిగూడ ప్రాంతంలో 500కి పైగా ఇళ్లు సందర్శించారు. రోడ్లు, డ్రైనేజీ, స్ట్రీట్ లైట్ సమస్యలపై ప్రజల ఫిర్యాదులు విన్నారు. కేంద్రం నిధులు ఇచ్చినా, బీఆర్ఎస్%–%కాంగ్రెస్ ప్రభుత్వాలు వాటిని వినియోగించలేకపోయాయి" అని కిషన్ రెడ్డి విమర్శించారు. **జాతీయ%–%రాష్ట్ర నేతల దండయాత్ర ..** బిజెపి జాతీయ, రాష్ట్ర నేతలు, ఎంపీలు, మాజీ మంత్రులు జూబ్లీహిల్స్‌లో ఇంటింటి ప్రచారంలో నిమగ్నమయ్యారు. ఆంధ్రప్రదేశ్ బిజెపి కార్యకర్తలు కూడా దీపక్ రెడ్డి విజయానికి కృషి చేస్తున్నారు. పార్టీకి ఇంతవరకు ఈ నియోజకవర్గంలో విజయం రాలేదు. ఈ ఉప ఎన్నికను ఏదైనా చేసి గెలవాలని బిజెపి వ్యూహం వేసింది.

**మహా పాదయాత్రలు %–% బలమైన వ్యూహం..** మాస్ క్యాంపెయినింగ్, మహా పాదయాత్రలు, మార్నింగ్ వాక్ ప్రచారాలతో బిజెపి గెలుపు అవకాశాలు పెరిగాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లను ప్రచారానికి ఆహ్వానించే ఆలోచనలో పార్టీ ఉన్నట్లు సమాచారం. 2023 ఎన్నికల్లో దీపక్ రెడ్డి



25,866 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. ఈసారి పార్టీ బలమైన వ్యూహంతో విజయం దిశగా దూసుకుపోతుందనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**జూబ్లీహిల్స్ కాషాయ వాతావరణం ..** బిజెపి నేతల ముమ్మర ప్రచారం, ప్రజల ఉత్సాహం వల్ల జూబ్లీహిల్స్‌లో వాతావరణం కాషాయరంగు సంతరించుకుందని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ ఉప ఎన్నిక రాష్ట్ర రాజకీయాలకు దిశానిర్దేశం చేసే కీలక పోరుగా మారిందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కార్యక్రమం లో జూబ్లీహిల్స్ బీజేపీ నాయకులు ఆలపాటి లక్ష్మి నారాయణ, అట్లూరి రామకృష్, ప్రేమ్ కుమార్, గారపాటి అనంతలక్ష్మి తది తరులు పాల్గొన్నారు.

# ప్రవచన సప్తాహంలో 6వ రోజు ఆలరించిన హరి విలాసం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃశ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం – వనస్థలిపురం భక్త సమాజం వారి సంయుక్త ఆధ్వర్యంలో వాసవి ఆలయ కళావేదికపై 6వ రోజు అన్నమరాజు ప్రభాకర్‌రావు చే హరి విలాసం ప్రవచనం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి కార్యక్రమాన్ని ప్రారంభిస్తు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం వారి సహకారంతో ఏడు రోజుల ప్రవచన సప్తాహ కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నామని వారికి కృతజ్ఞతలు తెలుపుతు ప్రవచన కర్తను వేదికపైకి ఆహ్వానించారు. కార్యక్రమంలో భాగంగా ఆఖరి రోజు పోచిరాజు శ్రీ రామచంద్రమూర్తి చే భక్త ప్రహ్లాద ప్రవచనాలు ఉంటాయని ప్రముఖ ప్రవచన కర్తలను ఆహ్వానిస్తున్నామని, భక్తులు విశేషంగా విచ్చేసి దిగ్విజయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి దేవాలయం తరపున తాతయ్య, కార్యదర్శి లక్ష్మినారాయణ, ఇతర కార్యాలయ భక్తులకు ఈ సందర్భంగా మూర్తి కృతజ్ఞతలు తెలిపారు. ప్రవచనముల ఏర్పాటుకు సహకరించిన సుగ్గున శ్రీ రాములుకు ఆయన ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కార్తీక మాసం రెండో సోమవారంను పురస్కరించుకుని సోమవారం సికింద్రాబాద్‌లోని చారిత్రాత్మకైన శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి ఆలయాన్ని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి నార్త్ జోన్ డి.సి.పి. రాశ్మి పెరుమల్‌తోకల్సి అమ్మవారి ఆలయాన్ని సందర్శించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్‌ను ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ ఈ.ఓ. మనోహర్‌రెడ్డి,అర్చకులు ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని,అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆలయంలోగల అద్దాల మండపంవద్ద చేపట్టిన దీపాలంకరణ కార్యక్రమంలో మహిళా భక్తులతో కల్సి ప్రత్యేకంగా దీపాలను వెలిగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా కూచిపూడి నృత్య కళాకారులను శాలువాతో ఘనంగా సత్కరించి,అమ్మవారి ప్రసాదాన్ని అందజేసి,ఆలయ ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ మండల తహసిల్దార్ పాండు నాయక్, దేవాలయ ఉద్యోగులు,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఉప్పల ఆర్థిక సహాయం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 03) ఆమనగల్లు మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన కంబాలపల్లి బజారయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు సురిగిమల్ల శేఖర్ ద్వారా మృతుని కుటుంబానికి మూడు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కంబాలపల్లి చంద్రయ్య, శ్రీకాంత్, మహేందర్, రాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీమంత్రి హరీష్ రావుకు ఉప్పల వెంకటేష్ పరామర్శ



ఆమనగల్లు మేజర్ న్యూస్ (నవంబర్03) మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావును మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ సోమవారం పరామర్శించారు. హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు ఇటీవల మృతిచెందగా హైదరాబాదులోని ఆయన నివాసంలో హరీష్ రావును కలిసి ఆయన తండ్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఉప్పల వెంకటేష్ వెంట జేఏసీ ఓయూ కరాటే రాజు నాయక్, తలకొండపల్లి మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్ తదితరులు ఉన్నారు.

# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన పాపయ్య యాదవ్



గండిపేట్, మేజర్ న్యూస (నవంబర్0 3)బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7 వ డివిజన్ పద్మ శ్రీ హిల్స్ లో 35 లక్షల రూపాయల నిధులతో చేపడుతున్న సీసీ రోడ్ పనులను కార్పొరేషన్ డి ఇ యాదయ్య, వర్క్ ఇన్స్పెక్టర్ వినయ్ లతో కలిసి పరిశీలించిన మాజీ కార్పొరేటర్ ప్రతినిధి పాపయ్య యాదవ్. ఈ సందర్భంగా పాపయ్య యాదవ్ మాట్లాడుతూ పనులలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పద్మశ్రీ హిల్స్ కాలనీ అధ్యక్షుడు, సభ్యులు పాల్గొన్నారు.

# విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు

– ఏడిఈ సిహెచ్ బాలకృష్ణ



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 03) విద్యుత్ సరఫరా లో అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటూ నిరంతర విద్యుత్ సరఫరాకు కృషి చేస్తున్నట్లు ఆమనగల్లు ఏడీఈ సిహెచ్ బాలకృష్ణ చెప్పారు. సోమవారం ఆమనగల్లు పట్టణంలోని విద్యుత్ కార్యాలయంలో వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడుగుల మండలాల వినియోగదారుల నుండి ట్రాన్స్ఫార్మర్ లో వోల్టేజి, మీటర్ల కేటగిరి, పేర్ల మార్పు సమస్యలపై ఆయన ఫిర్యాదులను స్వీకరించారు. అందులో కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని ఉన్నతాధికారులకు నివేదించారు. అనంతరం ఏడీఈ మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. లో వోల్టేజీ సమస్య నివారణకు నూతన సబ్ స్టేషన్లు, ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపినట్లు ఆయన చెప్పారు. విద్యుత్ సమస్యలు ఉంటే వినియోగదారులు సిబ్బంది దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈ లు నరేందర్, విజయ్ కుమార్, శ్రీనివాసరావు, లైన్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి, సిబ్బంది అశోక్, శేఖర్, మోజం, భాను, వినియోగదారులు పాల్గొన్నారు.

# శ్రీరామభద్ర క్షేత్రాన్ని సందర్శించిన జగద్గురువులు శ్రీ విధుశేఖర భారతీ మహా స్వామి!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :గత పది రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో తమ విజయ యాత్ర చేస్తున్న దక్షిణామ్నాయ శ్రీ శృంగేరి శారదా పీఠం జగద్గురువులు శ్రీ విధుశేఖర భారతీ మహా స్వామి వారు ఈరోజు తూముకుంట మున్సిపాలిటీ లో కొలువైన శ్రీ రామ భద్ర క్షేత్రానికి విచ్చేశారు . పూజ్య మహా స్వామి వారు ఆలయం సందర్శించి అక్కడ గర్భ గుడిలో కొలువైన శ్రీ సీతా రామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి వార్లకు హారతి ఇచ్చి, ఆ క్షేత్రంలోనే ఉన్న గోశాలను దర్శించి గోవులకు పండ్లు తినిపించి భక్తులను అనుగ్రహించారు. ఈ క్షేత్రం ఇంత అద్భుతంగా ఎంతో రమణీయం గా దివ్య మహిమాన్వితమైన అత్యంత ఆధ్యాత్మిక శోభలు సంతరించుకునేలా రూపొందించిన ఆలయ నిర్మాత, వ్యవస్థాపకుడు శ్రీ రామభద్ర చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు బ్రహ పండరి సంతోష్ కుమార్ శర్మ ను అభినందించి అనుగ్రహిస్తూ మరొక్క మారు ఈ క్షేత్రానికి తప్పకుండా వచ్చి భక్తులను అనుగ్రహిస్తానని అన్నారు. ఈ సందర్భంగా మార్గశిర మాసం లో సంతోష్ పండరి శర్మ తల పెట్టనున్న సహస్ర చండి యాగానికి సంబంధించిన పత్రికను , శారదా మాత పెద్ద చిత్ర పటాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో అనేక మంది భక్తులు, వేద పండితులు పాల్గొని స్వామికి దీపాలతో పుష్పాలతో స్వాగతం పలికారు. అందరికీ స్వామివారు తమ కటాక్ష వీక్షణలతో ఆశీస్సులు అనుగ్రహించారు. అనేక సంవత్సరాల తర్వాత జగద్గురువులు మన భాగ్యనగరానికి వేంచేయడం, నల్లకుంట , మరియు సైనిక పురి శంకర మఠంలో విడిది చేసి ,ప్రత్యక్షంగా చంద్రమౌళీశ్వరుల ఆరాధన చేస్తూ రెండుపూటల వేలాది మంది భక్తులను అనుగ్రహిస్తు న్నారు. అప్పటినుండి అవిశ్రాంతంగా అనేక ప్రదేశాలను ,ఆలయాలను దర్శిస్తున్నారు . ఎన్నో ఎన్నో కార్యక్రమాలతో ఒత్తిడిగా ఉన్నా , మరో రెండురోజుల్లో స్వామివారి పర్యటన తెలంగాణలో ముగియనున్న తరుణంలో ఈ శ్రీరామభద్ర క్షేత్రాన్ని ఒక్కసారి సందర్శించాలని ప్రార్థించిన సంతోష్ పండరి శర్మ పై తమకున్న ప్రేమతో స్వామీజీ ఈ రోజు అదీ కార్తీకమాసం క్షీరాబ్ధి ద్వాదశి రోజున రావడం, భక్తులను ఆశీర్వదించడం శ్రీ రామ భద్ర క్షేత్రం భక్తులు చేసుకున్న పుణ్యంగా అందరూ భావిస్తున్నారు. సురేష్ కాస్యప్ పాల్గొన్నారు.

# కేఎల్ యూనివర్సిటీ అకడమిషియన్లకు భారత విద్యా ప్రావీణ్య పురస్కారాలు




ఖైరతాబాద్ మెజార్ న్యూస్ : కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ కి ఘనత చేకూరింది. ఆ విశ్వవిద్యాలయానికి చెందిన నలుగురు ప్రముఖ అకడమిషియన్లు 'భారత్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025'లో అగ్రస్థాయి పురస్కారాలు అందుకున్నారు. బ్రెయిన్ ఓ విజన్ సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని టి–హబ్‌లో ఈ అవార్డు కార్యక్రమం జరిగింది. దేశవ్యాప్తంగా విద్య, పరిశోధన, సృజనాత్మకత రంగాల్లో విశిష్టమైన కృషి చేసిన వారిని ఈ అవార్డులతో సత్కరించారు. కేఎల్‌హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్ డీన్ డాక్టర్ ఆనంద్ బేతాపూడి , విద్యా ఆవిష్కరణలు, బోధనా పద్ధతులు, సంస్థాభివృద్ధిలో చేసిన కృషికి గాను భీష్మ ఆచార్య అవార్డు అందుకున్నారు. కేఎల్‌హెచ్ అజీజ్‌నగర్ క్యాంపస్ ప్రిన్సిపల్ డాక్టర్ రామకృష్ణ అకెల్లా పరిశోధన ఆధారిత విద్య, విభాగాల సమన్వయం, విద్యార్థుల మార్గదర్శకతలో చేసిన కృషికి గాను భీష్మ ఆచార్య అవార్డు అందుకున్నారు. స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ డైరెక్టర్ పి. సాయి విజయ్ విద్యార్థుల్లో అనుభవాత్మక విద్య, సామాజిక బాధ్యత పెంపొందించడంలో చూపిన దూరదృష్టి నాయకత్వానికి గాను అనంత ఆచార్య అవార్డు పొందారు. ఆయన నాయకత్వంలో ద్వారా సామాజిక ఇంటర్న్‌షిప్‌లు, గ్రామాభివృద్ధి, ఐక్యరాజ్యసమితి స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా అనేక అవుట్‌రీచ్ కార్యక్రమాలు అమలు చేశారు. కేఎల్ విజయవాడ క్యాంపస్‌లోని కామర్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. శివ కుమార్ బోధన, పరిశోధన, విద్యార్థి అనుసంధానంలో సృజనాత్మకతకు గాను యువ ఆచార్య అవార్డు అందుకున్నారు. అవార్డు గ్రహీతలను అభినందిస్తూ కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ ఇంజి. కోనేరు లక్ష్మణ్ హవీష్ మాట్లాడుతూ, "ఈ గుర్తింపులు మా విశ్వవిద్యాలయం విద్యా ప్రాముఖ్యత, పరిశోధన, ఇన్నోవేషన్ పట్ల ఉన్న కట్టుబాటును ప్రతిబింబిస్తున్నాయి. మా అధ్యాపకులు విద్యార్థులను లక్ష్యంతో నాయకత్వం వహించేలా ప్రేరేపిస్తున్నారు," అని పేర్కొన్నారు. వడ్డేశ్వరం ప్రధాన క్యాంపస్‌తో పాటు హైదరాబాద్‌లోని అజీజ్‌నగర్, బచుపల్లి, కొండాపూర్ గ్లోబల్ బిజినెస్ స్కూల్ క్యాంపస్‌ల ద్వారా కేఎల్ యూనివర్సిటీ "విజ్డమ్, ఇన్నోవేషన్, హ్యూమానిటీ" విలువలతో పరిశోధన, అంతర విభాగ విద్య, గ్లోబల్ సహకారంలో జాతీయ ప్రమాణాలను నెలకొల్పుతోంది.

# ఆధ్యాత్మిక చింతనతో మానసిక, శారీరక ప్రశాంతత

## శ్రీ మల్లికార్జున భక్త సమాజం వారి అన్నదాన కార్యక్రమంలో వనస్థలిపురం సి.ఐ మహేష్‌గౌడ్





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఆధ్యాత్మిక చింతన ద్వారా ప్రతి ఒక్కరిలో మానసిక, శారీరక ప్రశాంతత చేకూరుతుందని తద్వారా శాంతి సమాజం ఏర్పాటు జరుగుతుందని వనస్థలిపురం సి.ఐ మహేష్‌గౌడ్ అన్నారు. సమాజ హితం కోరుతు ఆధ్యాత్మికతను పెంపొందించే కార్యక్రమంలో భాగంగా శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షులు ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ చేస్తున్న కృషి అభిన ందనీయమన్నారు. తెలంగాణ శివ స్వాముల రాష్ట్ర అధ్యక్షులు, శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి దేవాలయం చైర్మన్, శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షులు శివ గురు స్వామి ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న నిత్యన్నదాన కార్యక్రమంలో నిర్వాహకుల ఆహ్వానం మేరకు సి.ఐ మహేష్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర కార్తీక మాస వేళ ఆలయంలో అయ్యప్ప స్వాములు, శివ స్వాములు, భవానీ స్వాములు, సాధారణ భక్తులకు కూడా 41 రోజుల పాటు అన్నదానం కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. శివ స్వాములకు వసతి ఏర్పాటుతో పాటు శ్రీ శైల దర్శనం కూడా చేయించడం హర్షణీయమని తెలిపారు. ఈ సందర్భంగా సి.ఐ మహేష్‌గౌడ్‌ను ఆలయ చైర్మన్ ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ శాలువాతో సత్కరించారు.

# అధికారులతో కలిసి ఆంధ్రకేసరి నగర్‌లో పర్యటించిన కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఆంధ్రకేసరినగర్ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సోమవారం జిహెచ్‌ఎమ్‌సి, జలమండలి అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే కాలనీలోని రోడ్లు, పార్క్, అభివృద్ధి, కమ్యూనిటీ హాల్ నిర్మాణం , నూతన భూగర్భ డ్రైనేజ్ సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎమ్‌సి ఇంజనీరింగ్ విభాగం ఇఇ రమేష్ బాబు, జిహెచ్‌ఎమ్‌సి ఎసిపి విజయలక్ష్మి, జలమండలి డిజిఎం రాజ్‌గోపాల్, ఇంజనీరింగ్ విభాగం డిఇ దామోదర్‌రావు, జలమండలి మేనేజర్ భవ్య, కాలనీ అధ్యక్షులు రవిశంకర్, కార్యదర్శి శ్రీనివాసులు, పెంటారెడ్డి, వెంకటేష్ యాదవ్, సుశీలాదేవి తదితరులు పాల్గొన్నారు.

# తీవ్ర ఆర్థిక సంక్షోభంలో అల్కోబెవ్ కంపెనీలు

### - ప్రభుత్వం చెల్లింపుల ఆలస్యంతో సతమతం

### - రూ.3366.21 బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్

హైదరాబాద్, మేజర్ న్యూస్: తీవ్ర ఆర్థిక సంక్షోభంలో అల్కోబెవ్ కంపెనీలు కొట్టుమిట్టాడుతున్నాయని ఐఎస్‌డబ్ల్యుఏఐ (ఇంటర్నేషనల్ స్పిరిట్స్ అండ్ వైన్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) సీఈఓ సంజిత్ పాధి, బీఏఐ (బ్రూవర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) డైరెక్టర్ జనరల్ వినోద్ గిరి, సీఐఏబీసీ (కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఆల్కహాలిక్ బెవరేజ్ కంపెనీస్) డైరెక్టర్ జనరల్ అనంత్ అయ్యర్ ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో పండుగ సీజన్ ముందు పేమెంట్ సంక్షోభం మరింత తీవ్రమవడంతో మద్యం కొరత ఏర్పడే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో మద్యం, బీర్ సరఫరా ప్రభుత్వ ఆధీనంలోని హెూల్‌సేల్ కార్పొరేషన్ ద్వారా జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చెల్లింపులను భారీగా ఆలస్యం చేయడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. అక్టోబర్ 15, 2025 వరకు ప్రభుత్వం కేవలం రూ.484.58 కోట్లు మాత్రమే విడుదల చేసిందన్నారు. దీనిలో కూడా మే 1 నుంచి 15, 2024 కాలానికి చెందిన రూ.350 కోట్లు ఉన్నాయన్నారు. అక్టోబర్ 15 తర్వాత ఒక్క రూపాయి కూడా చెల్లించలేదన్నారు. దీంతో మొత్తం బకాయిలు చెల్లింపులు ఇప్పుడు రూ.3366.21 కోట్లకు చేరాయన్నారు. అందులో రూ.1959.72 కోట్లు మే 2024 నుంచి ఆగస్టు 2024 మధ్య కాలానికి చెందినవన్నారు. ప్రభుత్వం సరుకు సరఫరా తర్వాత 45 రోజుల్లో చెల్లింపులు చేయాలన్న ఒప్పందాన్ని స్పష్టంగా ఉల్లంఘించిందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్టోబర్ 2025లో జారీ చేసిన కొత్త లిక్కర్ లైసెన్సుల కోసం ప్రభుత్వం వసూలు చేసిన అప్లికేషన్ ఫీజులు (సుమారు రూ.3000 కోట్లకు పైగా)ను గతంలో సరఫరా చేసిన మద్యం, బీర్ బకాయిల చెల్లింపులకు వినియోగించాల్సిందిగా విజ్ఞప్తి చేశామన్నారు. అది అమలు కాలేదన్నారు. ప్రభుత్వం చెల్లింపులు చేయాలన్న ఉద్దేశం కూడా కనిపించడం లేదన్నారు. ఈ పరిణామం రాష్ట్ర ప్రతిష్టపై కూడా ప్రభావం చూపుతుందన్నారు. బ్రాండ్ తెలంగాణకు దెబ్బతగిలే అవకాశం ఉందన్నారు. మద్యం రంగంపై మాత్రమే కాకుండా ఇతర రంగాలపై కూడా పడుతుందన్నారు. భవిష్యత్తు పెట్టుబడులు కూడా తగ్గే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

# హ్యాట్రిక్ సాధించిన హరిప్రసాద్ !



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఎన్నికలలో మూడోసారి సంయుక్త కార్యదర్శిగా ఎన్నికై హ్యాట్రిక్ సాధించిన చిలుకూరి హరిప్రసాద్ కు మున్నూరుకాపు ఐక్య పోరాట సమితి అధ్యక్షులు కొండూరు వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి కట్టెల సుభాష్ అభినందనలు తెలిపారు. హరిప్రసాద్ గారికి 1000 ఓట్లలో 600 ఓట్లు పోల్ అయ్యాయి, 157 ఓట్ల ఆదికత్వంతో తన సమీప ప్రత్యర్థిపై ఘన విజయం సాధించడం అభినందనీయమన్నారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో ఇంతకు ముందు కార్యవర్గ సభ్యులుగా కూడా ఎన్నికైనారని వారు తెలిపారు.

# దేవదాస్' నుంచి 'జవాన్' వరకు -షారుఖ్ ఖాన్‌కి సినీ పోలిస్ ఘన నివాళి

### దేశవ్యాప్తంగా 24 నగరాల్లో షారుఖ్ ఖాన్ ఫిల్మ్ ఫెస్టివల్




హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశంలో తొలి అంతర్జాతీయ మల్టీప్లెక్స్ చైన్‌గా పేరుగాంచిన సినీ పోలిస్ ఇండియా బాలీవుడ్ సూపర్ స్టార్ షారుఖ్ ఖాన్సినీ ప్రస్థానానికి అంకితమైన ప్రత్యేక చిత్రోత్సవాన్ని నిర్వహిస్తోంది. అక్టోబర్ 31 నుంచి ప్రారంభమైన ఈ "షారుఖ్ ఖాన్ ఫిల్మ్ ఫెస్టివల్" దేశంలోని 24 నగరాల్లో ఆయన అత్యంత ప్రజాదరణ పొందిన ఏడు చిత్రాలను ప్రదర్శిస్తోంది. ఈ ఉత్సవంలో షారుఖ్ ఖాన్ నటించిన ప్రముఖ సినిమాలు 'కభీ హా కభీ నా', 'దేవదాస్', 'దిల్ సె', 'మేన్ హూన్ నా', 'ఓం శాంతి ఓం', 'చెన్నై ఎక్స్‌ప్రెస్', 'జవాన్' ప్రదర్శించబడుతున్నాయి. సినీ పోలిస్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ దేవాంగ్ సంపత్ మాట్లాడుతూ "భారతీయ సినీ రంగాన్ని షారుఖ్ ఖాన్‌లా ప్రభావితం చేసిన నటులు చాలా తక్కువ. ఈ ఫెస్టివల్ ద్వారా ఆయన వారసత్వాన్ని, ఆయన సినిమాల ద్వారా ప్రజలు పంచుకున్న ఆనందాన్ని మళ్లీ పెద్ద తెరపై అనుభవించే అవకాశం ఇవ్వాలనుకుంటున్నాం. సినీ పోలిస్‌లో ప్రతి స్క్రీనింగ్ ఒక ప్రత్యేక అనుభూతిగా ఉండాలని మేము నమ్ముతాం. అందుకే ఈ వేడుకను దేశవ్యాప్తంగా ప్రేక్షకులకు మరపురాని అనుభవంగా అందిస్తున్నాం" అన్నారు. సినీ ప్రేమికులకు షారుఖ్ ఖాన్ చలనచిత్ర ప్రయాణాన్ని తిరిగి పెద్ద తెరపై ఆస్వాదించే అరుదైన అవకాశం ఇది.

సూర్య
www.suryaa.com



# మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ఉపాధి మార్గాల ను ఎంచుకొని మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సూచించారు. శేరిలింగంపల్లి డివిజన్ నెహ్రూ నగర్ బస్తీ దావఖాన లో జన శిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యూటీషియన్ శిక్షణ కేంద్రాన్ని సోమవారం శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన శిక్షణ ద్వారా ఉపాధి మార్గాలను ఎంచుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కార్పొరేటర్ సూచించారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. జన శిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో బ్యూటిషన్ శిక్షణ నేర్చుకునే మహిళలకు తన వంతు సహకారం ఎల్లప్పుడు అందిస్తానని హామీ ఇచ్చారు. బస్తీ దవఖానాలోని పై ఫ్లోర్ లో బ్యూటిషన్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ కు వెసులుబాటు కల్పించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కి జన శిక్షణ సంస్థాన్ వారు శిక్షణ పొందే మహిళలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, జన శిక్షణ సంస్థాన్ డైరెక్టర్ రాంమోహన్ రెడ్డి, ప్రోగ్రామ్ అసోసియేట్ స్వప్న రెడ్డి, వహీద్, టీచర్ ఇర్ఫాన, తన్వీర్ బేగం, మహేందర్ సింగ్, జగదీశ్, సర్వేష్ కుమార్, షబాజ్, సంపత్, జన శిక్షణా సంస్థాన్ సిబ్బంది, శిక్షకులు, శిక్షణార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల ఇష్యూను పొడిగించిన మంగళం ఫైనాన్స్ లిమిటెడ్

అమీర్ పేట,మేజర్ న్యూస్:ప్రముఖ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ అయిన మంగళం ఇండస్ట్రియల్ ఫైనాన్స్ లిమిటెడ్ (బిఎస్ఈ: 537800), కంపెనీ తన హక్కుల ఇష్యూను పొడిగించినట్లు ప్రకటించింది. కంపెనీ హక్కుల ఇష్యూ ఇప్పుడు తెరిచి ఉండి, నవంబర్ 14, 2025న ముగుస్తుంది. కంపెనీ హక్కులు ఇష్యూ 48,08,21,750 ఈక్విటీ షేర్ల ఇష్యూ,ఒక్కో షేరుకు ? 1 ఇష్యూ ధరతో,రూ. 48.08 కోట్ల వరకు ఉంటుంది. రైట్స్ ఇష్యూ నుండి వచ్చే నికర ఆదాయం దాని మూలధన స్థావరాన్ని పెంచడానికి మరియు దాని ఎన్ బి ఎఫ్ సి కార్యకలాపాలకు సంబంధించి దాని కార్యాచరణ స్థాయిని విస్తరించడానికి నిధుల అవసరాలను అందించడానికి ఉపయోగించబడుతుంది. ముందుగా కంపెనీ కొత్త ఫ్లీట్ ఫైనాన్సింగ్ చొరవ ద్వారా ఎలక్ట్రిక్ మొబిలిటీ సొల్యూషన్స్‌కు నిధులు సమకూర్చడానికి తన వ్యూహాత్మక నిబద్ధతను ప్రకటించింది. కార్బన్ పాదముద్రలను తగ్గించడం,స్థిరత్వం అనే జాతీయ లక్ష్యానికి దోహదపడటం అనే దాని ముందుచూపు విధానంలో భాగంగా,ఎమ్ ఐ ఎఫ్ ఎల్ దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వెహికల్ ఫ్లీట్ ఆపరేటర్లకు నిధులను అందిస్తుంది. ఈ ప్రయత్నం పరిశుభ్రమైన,మరింత స్థిరమైన రవాణా పర్యావరణ వ్యవస్థకు పరివర్తనకు మద్దతు ఇచ్చే దిశగా ఒక ప్రధాన అడుగు. ఈ చొరవ ఫ్లీట్ ఆపరేటర్లకు గ్రీన్ మొబిలిటీని మరింత అందుబాటులో ఉండే మరియు ఆచరణీయమైన ఎంపికగా మార్చడం లక్ష్యంగా పెట్టుకుంది,పోటీ నిబంధనలు మరియు సౌకర్యవంతమైన తిరిగి చెల్లింపు ఎంపికలతో,ఎమ్ ఐ ఎఫ్ ఎల్ నుండి ఫైనాన్సింగ్ పరిష్కారాలు ఫ్లీట్ ఆపరేటర్ల నిర్దిష్ట అవసరాలను తీర్చడానికి అనుకూలీకరించబడతాయి,వారు సులభంగా ఎలక్ట్రిక్ వాహనాలకు మారడానికి సహాయపడతాయి. ఎమ్ ఐ ఎఫ్ ఎల్ యొక్క అనుభవజ్ఞులైన నిపుణుల బృందం ప్రక్రియ అంతటా మార్గదర్శకత్వాన్ని అందిస్తుంది,ప్రతి ప్రాజెక్ట్ సజావుగా అమలు చేయబడుతుందని నిర్ధారిస్తుంది. మంగళం ఇండస్ట్రియల్ ఫైనాన్స్ లిమిటెడ్ ఒక ప్రముఖ ఆర్థిక సేవల ప్రదాత,విస్తృత శ్రేణి రంగాలకు దాని వినూత్న ఫైనాన్సింగ్ పరిష్కారాలకు ప్రసిద్ధి చెందింది. స్థిరమైన వృద్ధిని పెంపొందించడంపై దృష్టి సారించి,క్లీన్ ఎనర్జీ మరియు ఎలక్ట్రిక్ మొబిలిటీతో సహా గ్రీన్ ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వడానికి అంకితం చేయబడింది. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆర్థిక ఉత్పత్తుల ద్వారా భారతదేశం యొక్క స్థిరమైన భవిష్యత్తు వైపు పురోగతికి దోహదపడటానికి కంపెనీ కట్టుబడి ఉంది.

# రైలు కార్యకలాపాల నిర్వహణలో భద్రతపై సమీక్ష

## దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ





హైదరాబాద్, మేజర్‌న్యూస్ : దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్, ప్రధాన విభాగాధిపతులతో కలిసి జోన్ వ్యాప్తంగా రైలు కార్యకలాపాల భద్రతపై వివరణాత్మక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డివిజనల్ రైల్వే మేనేజర్లు (డి.ఆర్.ఏంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు సంజయ్ కుమార్ శ్రీవాస్త భద్రతా సమీక్ష సందర్భంగా, భద్రతా అవగాహనను మరింత పెంపొందించడానికి, రైలు కార్యకలాపాలను మెరుగుపరచడానికి నాన్-ఇంటర్‌లాకింగ్ గేట్ల వద్ద ప్రత్యేక భద్రతా డ్రైవ్ నిర్వహించాలని డివిజనల్లను ఆదేశించారు. అంతేకాకుండా, శీతాకాలంలో రైలు కార్యకలాపాలు సజావుగా జరిగేలా శీతాకాల సంసిద్ధత డ్రైవ్‌ను చేపట్టాలని జనరల్ మేనేజర్ అధికారులకు సూచించారు. జోన్ అంతటా పొగమంచు భద్రతా పరికరాల నిల్వల స్థితిని కూడా ఆయన సమీక్షించి పొగమంచు పరిస్థితుల దృష్ట్యా అవసరమైన పరికరాలను తగినంత నిల్వలను ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. జనరల్ మేనేజర్ ఇంజనీరింగ్, మెకానికల్, సిగ్నల్ %ఽ% టెలికమ్యూనికేషన్ మరియు ఎలక్ట్రికల్ వంటి వివిధ విభాగాలకు సంబంధించిన భద్రతా కార్యాచరణ ప్రణాళికలను సమీక్షించారు. గూడ్స్ షెడ్‌లలో సీసీటీవీల ఏర్పాటు స్థితిని ఆయన సమీక్షించారు. పనులను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సిబ్బంది పనివేళల గురించి కూడా చర్చిస్తూ విశ్రాంతి సమయాన్ని మరింత మెరుగుపరచడానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.

# శ్రీ శివ మార్కండేయ ఆలయంలో ఆహూతులను ఆకట్టుకున్న కార్తీక సోమవార వ్రత ప్రాశస్త్యం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతిరుమల తిరుపతి దేవస్థానములు, హింధూ ధర్మ ప్రచార పరిషత్ హైదరాబాద్ - శ్రీ శివ మార్కండేయ దేవాలయం వారి సంయుక్త ఆధ్వర్యంలో ప్రవచన సప్తాహం కార్యక్రమంలో భాగంగా సోమవారం సాయంత్రం చెరువు హరి శ్రీ పినాక పాణి శర్మ చే నిర్వహించిన కార్తీక సోమవార వ్రత ప్రాశస్త్యం ప్రవచనం ఆహూతులను ఆకట్టుకుంది. కార్తీక మాస పర్వదినోత్సవాలలో ప్రవచన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా భక్తులు, కాలనీల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారని దేవాలయ కమిటి అధ్యక్షులు మ్యాన సత్యనారాయణ తెలుపుతు ప్రవచన కర్తను శాలువాతో సత్కరించారు. భక్తులు, కాలనీల వాసుల కోసం ప్రవచన సప్తాహం కార్యక్రమాలను విజయవంతం చేస్తున్న ఆలయ కమిటి కార్యవర్గం, భక్తులు, కాలనీల వాసులు, సహకరించిన సుగ్గన శ్రీ రాములుకు వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

# నవీన్ యాదవ్‌ను అధిక మెజారిటీతో గెలిపించండి

## నిర్మల జగ్గారెడ్డి, హబీబా సుల్తానా



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బోరబండ డివిజన్‌లోని భరత్‌నగర్‌లో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. నవీన్ యాదవ్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. కార్పొరేటర్, బోరబండ మాజీ డిప్యూటీ మేయర్ ఎండి బాబా ఫసియుద్దీన్ సతీమణి హబీబా సుల్తానా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నిర్మల జగ్గారెడ్డి చైర్‌పర్సన్ టీఎస్ఐసీసీ పాల్గొన్నారు. రాష్ట్ర సీనియర్ నాయకులు మహ్మద్ ముస్తాఫా, కాంగ్రెస్ నాయకులు మహేష్‌గౌడ్, బస్తీ అధ్యక్షులు, సయ్యద్ ఖయ్యుమ్, ఖలీల్ అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# చందానగర్ కెఎస్ఆర్ ఎన్క్లేవ్ కాలనీలో కార్తీక మాస వన సమారాధన మహోత్సవం పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ





చందానగర్,మేజర్ న్యూస్ : చందా నగర్ డివిజన్ పరిధిలోని కెఎస్ఆర్ ఎన్క్లేవ్ కాలనీలో జరిగిన కార్తీక మాస వనభోజన మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లు ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్తీక మాసానికి ఉన్న పవిత్రతను, వన సమారాధన కార్యక్రమాల ద్వారా కుటుంబ సభ్యుల మధ్య సాన్నిహిత్యం పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ తరహా సంస్కృతి, సంప్రదాయాలను జాగృతం చేయడం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని జూబ్లీహిల్స్ బీజేపీ నాయకులు ఆలపాటి లక్ష్మి నారాయణ జూబ్లీహిల్స్ ఓటర్లను విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్ కొంపల్లి ప్రాంతాల్లో సందర్శిన సమయాల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్

# ప్రభుత్వ వైఫల్యంతోనే మీర్జాగూడ బస్సు ప్రమాదం

## ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్



హిమాయత్ నగర్,మేజర్ న్యూస్ : రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ బస్సు ప్రమాద దృశ్యాలు పలు హృదయాలను కలిచివేస్తున్నాయని, ఇప్పటివరకు 19 మంది మృతి చెందడం పై ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. బస్సు ప్రమాదంపై బాధ్యత వహించి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాజీనామా చేయాలనీ డిమాండ్ చేసారు. జిల్లాలలో చాల రోడ్లు గుంతలు ఏర్పడి, కంకర తేలి అత్యంత ప్రమాదకరమైనవిగా మారాయని, రోడ్లు బాగు చేయడంలో ప్రభుత్వం పుర్తిగా విఫలమైందని విమర్శించారు. దారుణమైన రోడ్లు, ఆర్టీఏ అధికారుల నిఘా వైఫల్యం కారణంగా రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య మరియు మరణాల రేటు రోజురోజుకు పెరుగుతూనే ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి మీర్జాగూడ బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు కోటి రూపాయల ఎక్స్ గ్రేసియా చెల్లించి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని అలాగే గాయపడ్డ బాధితులకు 25 లక్షల ఎక్స్ గ్రేసియా తోపాటు హైదరాబాద్ లో కార్పొరేట్ వైద్యం అందించాలని దిడ్డి సుధాకర్ డిమాండ్ చేసారు.

# బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్‌లో ఆంకో-న్యూట్రి సమ్మిట్ 2025




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ %డ% రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ తన రజతోత్సవాల భాగంగా, ఇండియన్ అసోసియేషన్ ఫర్ పేరెంటరల్ అండ్ ఎంటరల్ న్యూట్రిషన్ %-% తెలంగాణ చాప్టర్ సహకారంతో నేడు "ఆంకో-న్యూట్రి సమ్మిట్ 2025" ను నిర్వహించింది. సమ్మిట్‌లో క్యాన్సర్ సంరక్షణలో క్లినికల్ న్యూట్రిషన్ యొక్క అభివృద్ధి చెందుతున్న పాత్రపై విశ్లేషణాత్మక చర్చలు జరిగాయి. చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డా. కె. కృష్ణయ్య, తెలంగాణ చాప్టర్ అధ్యక్షుడు డా. సుబ్బారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. కె. కల్పన రఘునాథ్, అసోసియేట్ డైరెక్టర్ (అకాడమిక్స్)బీ డా. కె. ఫణి కోటేశ్వరరావు, మెడికల్ సూపరింటెండెంట్ కూడా పాల్గొన్నారు. డా. కృష్ణయ్య మాట్లాడుతూ సముపార్జించిన జ్ఞానాన్ని వైద్య రంగంలోని ఇతరులతో పంచుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఒక వేదికగా ఉంటాయి. పాల్గొనేవారు తమ సమయాన్ని సద్వినియోగం చేసుకొని, తమ రంగంలో కొత్త అభివృద్ధులను తెలుసుకొని రోగులకు మెరుగైన సంరక్షణ అందించగలరు" అన్నారు. డా. సుబ్బారెడ్డి మాట్లాడుతూ, "క్లినికల్ కేర్‌లో మెరుగైన ఫలితాల కోసం వైద్యులు మరియు సపోర్టివ్ థెరపిస్టులు బృందంగా పనిచేయడం అత్యవసరం. ఈ సమ్మిట్ ద్వారా డెలిగేట్స్ ఒకరితో ఒకరు అనుభవాలను పంచుకోవడం ద్వారా ఉత్తమ చికిత్సా విధానాలు అవగతం చేసుకోగలరు" అన్నారు. వి. ప్రశాంతి సూర్యనారాయణ, చీఫ్ డైటీషియన్, క్లినికల్ న్యూట్రిషన్ %డ% డైటెటిక్స్ విభాగం నేతృత్వంలోని బృందం ఈ సమ్మిట్‌ను నిర్వహించింది. ఇందులో భారతదేశం మరియు విదేశాల నుండి ఆంకాలజిస్టులు, పోషకాహార నిపుణులు మరియు పరిశోధకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆరు శాస్త్రీయ సెషన్లు మరియు ప్యానెల్ చర్చలు నిర్వహించారు. **చర్చించిన ముఖ్య అంశాలు:** శ్లేష్మ పొర ఆరోగ్యంపై రేడియేషన్ ప్రభావాలు, గట్ మైక్రోబయోటా మరియు ఆంకాలజీలో దాని ప్రాముఖ్యత, హెమటోపోయిటిక్ స్టెమ్ సెల్ మార్పిడిలో పోషక సంరక్షణ పిల్లల ఎముక మజ్జ మార్పిడి సమయంలో అవసరమైన మద్దతు రొమ్ము క్యాన్సర్ సంరక్షణలో పోషకాహార ప్రాధాన్యం సమ్మిట్‌లో డా. వెనెస్సా ఫుచ్స్ (మెక్సికో), డా. దేబ్జ్యోతి ధర్, డా. దిలీప్ కుమార్ గుడిపూడి, డా. పవన్ కుమార్ బోయెల్లా, కిషోరే జాదవ్, డా. సుమతి, డా. రజని, డా. ప్రవీణ్ కుమార్, డా. నిఖిల్, మరియు డా. నిషా హరిహరన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ %డ% రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ తన విద్యా నైపుణ్యం, కారుణ్య సంరక్షణ మరియు బహుళ విభాగ ఆవిష్కరణల పట్ల నిబద్ధతను మరోసారి చాటుకుంది.

# ప్రణాళిక బద్ధంగా డివిజన్ అభివృద్ధి : కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్ , మేజర్ న్యూస్ : చంపాపేట్ డివిజన్ శిఖర ఎనక్లేవ్ లో రూ. 29 లక్షల వ్యయంతో స్ట్రామ్ వాటర్ డ్రైన్ పైప్‌లైన్ నిర్మాణ పనులను సోమవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి కాలనీ సభ్యులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయిరాం నగర్ కాలనీ మీదుగా శిఖర ఎనక్లేవ్ పటేల్ నగర్ వరకు మెయిన్ రోడ్డుపై 120 మిల్లీమీటర్ల డైమీటర్ ఆర్ సి సి పైప్‌లైన్ ద్వారా వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు చేపడుతున్నామన్నారు. చంపాపేట్ డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా ఒక ప్రణాళిక ప్రకారం దశలవారీగా వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అలాగే స్టార్మ్ వాటర్ డ్రైన్ లైన్ వేసిన వెంటనే రోడ్డు నిర్మాణం కూడా చేపట్టి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కాలనీలో ప్రజల సమస్యల పరిష్కారం దిశగా చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, నాయకులు లింగాల దశరథ్ గౌడ్, జగదీష్ రెడ్డి, కే. నారాయణరెడ్డి, ఏ.ఈ సురేష్, వర్క్ ఇన్స్పెక్టర్ రాజు, శిఖర ఎనక్లేవ్ అధ్యక్షులు సి. శ్రీనివాస్ రెడ్డి, సెక్రెటరీ సామ రఘుపతి గౌడ్, డి.వెంకట్ రెడ్డి, ఎస్. సదానంద్ రెడ్డి, కృపాచారి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక నగర్‌లో బిఆర్ఎస్ ఆటో యూనియన్ పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన సతీష్

- పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నవీన్ యాదవ్
- నాయి బ్రాహ్మణుల ఏర్పాటుచేసిన మీటింగ్ లో వెంట్రుకలను ఎలా అయితే కత్తిరిస్తారో బిఆర్ఎస్ పార్టీ దుర్మార్గులు చేస్తున్నా దృశప్రచారాలను కూడా అలాగే కత్తిరించాలి







జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కార్మిక నగర్లో ఇంటింటి ప్రచారంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గారు.. కర్ణాటక చిక్కుబళ్లాపూర్ ఎమ్మెల్యే ప్రదీప్ ఈశ్వర్, కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు భవాని శంకర్ స్థానిక నాయకులు తదితరులు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీని తీవ్రంగా విమర్శిస్తూ మాట్లాడుతూ.. ప్రజలతో మోసపూరిత రాజకీయాలు చేసిన బీఆర్ఎస్ నాయకులను ఈ ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.. అభివృద్ధి, సంక్షేమం, పారదర్శకతతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల మద్దతు అవసరమని ఆయన పేర్కొన్నారు. అలాగే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపించి జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

# కార్తీక శోభ



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : వివేక్ నగర్ పార్క్‌లో కార్తీక సోమవారం ప్రత్యేక పూజాలు చేశారు. తులసీ దామోదర్ ప్పూజలు కళ్యాణం నిర్వహించారు. కార్తీక దీపాలను కాలనీ వాసులు..దంపతులు వెలిగించి కార్తీక శోభ తెచ్చారు. బిజీపే నేత శైలజాగోపాల్ డా. గౌరీ శంకర్ చామర్తి వానీస్వర శాస్త్రి గోవర్ధన్ సత్యం ఆఖిలేష్ కాపువాడ శ్రీను నాగేశ్వర్ రావు వనజ లలిత వనజ దేవి తదితరులు పాల్గొన్నారు

## తన్నీరు హరీష్ రావును పరామర్శించిన దుర్భాకుల వెంకటేశ్వర శర్మ



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 3 : సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు ఇటీవల స్వర్గస్తులైన సందర్భంగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ప్రముఖ జ్యోతిష్య వాస్తు పండితులు దుర్భాకుల వెంకటేశ్వర శర్మ హరీష్ రావు ను ఆయన నివాసంలో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లాకు బిఆర్ఎస్ నాయకులు జి. శ్రీరాములు, శ్రీకాంత్, జగదీశ్వర్ సునీల్ రాథోడ్, మాజీ జడ్పీ చైర్మన్ చైర్మన్ బిందు, మోతిలాల్ , డాక్టర్ సతీష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ సంగీతానికి ఆదరణ



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 3 : శాస్త్రీయ సంగీతానికి ఎంతో ఆదరణ ఉందని ప్రముఖ కర్ణాటక సంగీత విద్యాంసులు భీమ్ సేన్ అన్నారు. రాగ తరంగిణి మ్యూజిక్ స్కూల్ ఆధ్వర్యంలో ప్రముఖ సంగీత కళాకారిణి, గురువు తరంగిణి రామరాజు శిష్యులు సిరి ఐశ్వర్య, ఆరాధ్యలు శాస్త్రీయ గాన గోష్టి లయ స్వర తాళ బంధుర సమన్వితంగా జరిగింది. అన్నమయ్య, రామదాసు, త్యాగరాజు కీర్తనలు మధురంగా ఆలపించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భీమ్ సెన్ పాల్గొని విద్యార్థులను అభినందించి ప్రసంగించారు. తరంగిణి వంటి ఉత్తమ గురువు లభించటం వారి అదృష్టమని కీర్తించారు. అంకితభావంతో విద్యార్థులు సంగీతాన్ని అభ్యసించాలని ఆకాంక్షించారు. తరంగిణి మాట్లాడుతూ.. ఇటీవల ప్రభుత్వ కర్ణాటక సంగీత సర్టిఫికెట్ కోర్స్ లో తమ సంస్థ విద్యార్థులు మెరిట్ తో ఉత్తీర్ణులు అయ్యారని తెలిపారు. వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు, డాక్టర్ తెన్నేటి సుధాదేవి పాల్గొన్నారు.

# ముగిసిన కామిక్ కాన్,డ్రీమ్‌హాక్ ప్రదర్శన




అమీర్ పేట,మేజర్ న్యూస్: క్రంచీరోల్ సహకారంతో జరిగిన మారుతి సుజుకి అరేనా హైదరాబాద్ కామిక్ కాన్,డ్రీమ్‌హాక్ ఇండియాతో కలిసి చేసిన మూడు రోజుల ప్రదర్శన ఘనంగా ముగిసిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబర్ 31వ తేదీ నుంచి నవంబర్ 2వ తేదీ వరకు ఈ ప్రదర్శన ఇది జరిగింది. ఈ కార్యక్రమం బొమ్మల కథల (కామిక్స్), జపనీస్ యానిమేషన్ (అనిమే), వీడియో క్రీడల (గేమింగ్), ప్రత్యేక వేషధారణ (కాస్‌ప్లే) సహా వీటికి సంబంధించిన ప్రపంచ అభిమానులందరినీ ఒకచోట చేర్చిందన్నారు. ఈ సమావేశానికి 400 మందికి పైగా వేషధారులు సహా 40,000 మందికి పైగా అభిమానులు హాజరయ్యారు. నోడ్‌విన్ గేమింగ్ ఆధ్వర్యంలో కామిక్ కాన్ ఇండియా నిర్వహించిన ఈ ఈవెంట్‌కు అంతర్జాతీయ అతిథులుగా,నెట్‌ఫ్లిక్స్ యొక్క లూసిఫర్ ను రూపొందించడంలో ప్రసిద్ధి చెందిన రచయిత,కార్యనిర్వాహక నిర్మాత మైక్ కోస్టా,అలాగే టీనేజ్ మ్యూటెంట్ నింజా టర్టిల్స్ ,ఘోస్ట్ రైడర్,ఏలియన్ వంటి ప్రాచీన బొమ్మల కథలకు ఆకట్టుకునే ముఖచిత్రాలు వేయడంలో పేరుగాంచిన చిత్రకారుడు జె.గోన్జో వచ్చారు. వీరితో పాటు భారత నలుమూలల నుండి 17 మంది బొమ్మల కథల చిత్రకారులు,సృష్టికర్తలు,9 మంది ప్రదర్శనకారులు,80 మందికి పైగా ప్రదర్శనదారులు తమ అనుభవాలను అందించార న్నారు. అద్భుతమైన మారుతి సుజుకి అరేనా ప్రదర్శనతో పాటు,ఒక ఆట ద్వారా సందర్శకులను ఉత్సాహపరిచింది. ఇక క్రంచీరోల్ స్టాల్ అద్భుతంగా విజయం సాధించింది,రోజంతా వినిపించిన జపనీస్ యానిమేషన్ పాటల జాబితా ఆ ప్రాంతంలో అభిమానులను ఉల్లాసపరిచింది. ఆండ్రాయిడ్ ల్యాండ్ వద్ద పాన్‌ఫెస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో బీజీఎంఐ అభిమానులు స్వేచ్ఛా పోరాట వేదికలలోకి ప్రవేశించి,తమ ప్రత్యర్థులతో నేరుగా తలపడ్డారు. అమర్ చిత్ర కథ,టింకిల్ సంస్థలు ఒక ప్రత్యేకమైన వర్చువల్ రియాలిటీ అనుభవాన్ని అందించాయి. దీని ద్వారా అభిమానులు వారి శక్తివంతమైన కథా ప్రపంచాలలో పూర్తిగా లీనమయ్యే అవకాశం లభించింది. రన్నింగ్ మ్యాన్ రేజ్ రూమ్ దాని పేరు సూచించినట్లే,పాల్గొనేవారికి ఒత్తిడిని,కోపాన్ని తగ్గించుకోవడానికి ఒక అవకాశం కల్పించింది. ఈ సరదాకు అదనంగా ప్రిడేటర్ బాడ్ ల్యాండ్స్ జోన్,జూటోపియా 2 జోన్ కూడా తోడయ్యాయి. ఈ రెండూ తమదైన ప్రత్యేకతలను కనబరిచాయి. ఇందులో ఇండియన్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ కాస్‌ప్లే 2026 కోసం హైదరాబాద్ అర్హత పోటీలు కూడా నిర్వహించారు. ఇందులో ప్రచేత బెనర్జీ నగర స్థాయి పోటీలో విజయం సాధించి,రూ.50 వేల నగదు బహుమతిని గెలుచుకున్నారు. ఆమె ఇండియన్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ కాస్‌ప్లే 2026 ఫైనల్స్‌లో హైదరాబాద్ నగరానికి ప్రాతినిధ్యం వహిస్తారు.

## ఆన్‌లైన్ ఇన్‌వెస్ట్‌మెంట్ స్కామ్‌లకు పాల్పడిన ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన నగర సైబర్ క్రైమ్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వివిధ బ్యాంకుల్లో ఖాతాలు తెరిచి,అమాయకులకు తమ సంస్థలో డబ్బులు పెట్టుబడి పేడితే,అధిక లాభాలను అందజేస్తామంటూ, అమాయకులనుంచి భారీగా డబ్బులను దండుకుని నిండా మోసగించిన ముగ్గురు ఘరానా మోసగాళ్ళను నగర సైబర్ క్రైమ్ పోలీసులు సోమవారం అరెస్టు చేసి,వారివద్దనుంచి మొబైల్ ఫోన్లు,డెబిట్ కార్డ్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను నగర సైబర్ క్రైమ్ ఏ.సి.పి. శివ మారుతి తెలిపిన వివరాల ప్రకారం.....గంటూర్ జిల్లా తమ్మ రంగారెడ్డి నగర్‌కు చెందిన మడతల రమేష్‌రెడ్డి (25),విశాఖపట్నంలోని ఇందిరానగర్‌కు చెందిన గంధి శ్రీను (31),ఎన్టీఆర్ జిల్లా గన్నవరంకుచెందిన గుర్రపుకొండ శ్రీధర్ (43)లుకల్సి ఏలాంటి కష్టం లేకుండా సునాయాసంగా డబ్బులు సంపాదించేందుకు వాట్సాప్ మిసెజ్‌ద్వారా అమాయకుల్లో నిండా ఆశలు రేకెత్తించి,వాట్సాప్ ఆన్‌లైన్‌ద్వారా సీరిస్ ఆఫ్ ఆన్‌లైన్ ఇన్‌వెస్ట్‌మెంట్ ఫ్రాడ్‌కు పాల్పడుతూ తప్పించుకుని తిరుగుతున్న ముగ్గురు నిందితులను తమ పోలీసులు ఎంతో చాకచక్యంగా అరెస్టు చేసినట్లు ఏ.సి.పి. తెలిపారు. తమ సంస్థలో డబ్బులు పెట్టుబడి పెడితే, అధిక డబ్బులు పొందవచ్చంటూ అమాయకుల్లో ఆశలుపెట్టి, వారివద్ద నుంచి అందినకాడికి డబ్బులు దండుకుని నిండా మోసగించడంతో, బాధితులు తాము నిండా






మోసపోయామంటూ నగర సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును అందుకున్న నగర సైబర్ క్రైమ్ పోలీసులు రంగంలోకి దిగి, మోసగాళ్ల భరతంపట్టి, ముగ్గురు నిందితులను ఎంతో చాకచక్యంగా వ్యవహరించి, వారిని అరెస్టుచేసినట్లు ఏ.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో ఇన్‌స్పెక్టర్ ఎస్. నరేష్‌తోపాటు సైబర్ క్రైమ్ పోలీసులు పాల్గొన్నారు.

# నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 60 ఏళ్ళ వృద్ధ మహిళ అదృశ్యం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఓ 60 ఏళ్ళ వృద్ధ మహిళా ఆదృశ్యం అయిన సంఘటన నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను ఇన్‌స్పెక్టర్ కె. నారాయణరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.... రెడ్‌హిల్స్‌కు చెందిన చాంద్ సుల్తానా (60),వృత్తిరీత్యా వ్యాపారం చేసేదని,ఏత్తు 5.7 అంగుళాలని,ఛామన ఛాయ గుండ్రని ముఖం,తెల్లని వెంట్రుకలు కలిగి ఉంటుందని, తప్పిపోయిన సమయంలో ఆమె నల్ల రంగు బుర్ఖా ధరించినట్లు, ఆమెకు హిందీ భాష లో మాట్లాడుతుందని,ఏలాంటి దురఅలవాటు లేదని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఆమె ఆచూకి తెలిసిన వారు ఫోన్ 8712660170, 8712 549692,8712661241 అనే నెంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కేసును ఎస్.ఐ. సుమిత్రాదేవి నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నారు.

## వైభవంగా అమ్మవారి ఆలయ గోపురం,కలశ ప్రతిష్ట మహెూత్సవం





చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ రాజీవ్ నగర్‌లో శ్రీశ్రీశ్రీ గండమ్మ తల్లి దేవాలయంలో నూతనంగా నిర్మించిన గోపురం, కలశ ప్రతిష్ఠ సోమవారం ఆలయ కమిటీ చైర్మన్ మిరియాల రాఘవరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మిరియాల ప్రీతం, మిరియాల యామిని దివ్య దంపతులు గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవచనము, పంచ ద్రవ్య ప్రసనం, హెూమాలు, కలశ స్థాపన, పూర్ణకుంభాభిషేకం విశిష్ట పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, కార్పొరేటర్ నాగేందర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రఘునాథ్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు,చందానగర్ డివిజన్ ప్రజలు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## సుమధుర సుమిత్ర గానలహరి..!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : కొప్పరపు వెంకట్రావ్ కళాబందు (నటరాజ గాన కళా వేదిక) వనజ సంఘీ అరుణ మంజుల రాజేష్ జైశీల్ సినీ గీతాలను ఆలాపించారు. సుమిత్ర మోహన్ రావు ఈ వేడుక నిర్వహించారు సుమధుర సుమిత్ర గానలహరి - సంస్థ త్యాగరాయ గానసభలో పాటల విభావరి నిర్వహించారు.బీ ఎస్ ఎన్ ఎల్ ప్రసాద్ పాల్గొన్నారు.
: ముషీరాబాద్ మేజర్ న్యూస్

## మనమెంతో మన కంత వాటా

### జనాభా ప్రాతిపాదికన అన్ని వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాలి

### బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు వచ్చే దాకా పోరాడుదాం


### విశ్వకర్మలం రాజకీయంగా ఎదుగుదాం

### విశ్వకర్మ జెఎసి రాష్ట్ర కన్వీనర్ కౌలె జగన్నాదం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఆర్ధిక, రాజకీయ రంగాల్లో అత్యంత వెనుకబడిన వర్గాలకు చట్ట సభలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందని, అందుకోసం బిసిలు ఐక్యమత్యంతో పోరాటం చేయాల్సిన అవసరం ఉందని విశ్వకర్మ జెఎసి తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కౌలె జగన్నాదం అన్నారు. సోమవారం నగరంలో జరిగిన విశ్వకర్మ జెఎసి ప్రతినిధుల సమావేశంలో జగన్నాదం మాట్లాడుతూ బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి లో చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చన మాట ప్రకారం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఆర్ధిక, రాజకీయ రంగాల్లో అత్యంత వెనుకబడ్డ విశ్వకర్మలు హక్కుల సాధన కోసం ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో మన మెంతో మన వాటా మనకు కావాలని అందుకోసం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మనం కూడా పోటీ చేసి మన సత్తా చాటాలన్నారు. సమావేశంలో వికారాబాద్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌చారి, ఇతర సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీశ్ రావు పరామర్శించిన బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్



కొండాపూర్,మేజర్ న్యూస్ : సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు ఇటీవల కన్నుమూశారని తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం కోకాపేటలో క్రిస్ విల్లాలోని వారి నివాసంలో హరీశ్ రావును శేరిలింగంపల్లి యువనేత, భారాస సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ పరామర్శించారు. ఈ సందర్భంగా తన్నీరు సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన రవీందర్ యాదవ్.. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను అన్నారు.. అలాగే హరీష్ రావు సోదరుడు మహేష్ ను సైతం కలిసి సానుభూతి తెలిపారు.

# గౌతంనగర్ డివిజన్‌లో ఎమ్మెల్యే, కార్పోరేటర్ పర్యటన




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా గౌతంనగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జుననగర్ కాలనీ ప్రధాన రోడ్డులో ఓ బండ రాయి జారిపడింది. అక్కడ నిలిపి ఉన్న జీహెచ్ ఎంసీకి చెందిన చెత్త సేకరణ ఆటోపై పడి పూర్తిగా ధ్వంస మైంది. సంఘటన స్థలాన్ని సోమవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ మేకల సునీతరాముయాదవ్ సందర్శించి ఆటో డ్రైవర్ రమేష్ ను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జోనల్ కమిషనర్ రవి కుమార్, డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా, తహసిల్దార్ సీతారామ్ లతో ఎమ్మెల్యే, ఫోన్ లో మాట్లాడారు. రమే ష్‌కు తక్షణ ఆర్థిక సహాయం అందజేయాలని ఆయన ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా గుట్ట ప్రాంతంలో రక్షణ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. లిమృతుడి కుటుంబానికి పరామర్శ..గౌతంనగర్ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నగేష్ గౌడ్ కుమారు డు నిఖిల్ గౌడ్ ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. ఈ వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ ఐఎన్ నగర్‌లోని నగే ష్ నివాసానికి చేరుకుని పరామర్శించారు. నిఖిల్ గౌడ్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమాలలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాముయాద వ్, జేఏసి వెంకన్న, మండలి చిన్నయాదవ్, బైరు అనిల్, నర్సింగ్ రావు పాల్గొన్నారు.



# కేటీఆర్ వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతకరం

## ఏఐసిసి కో–ఆర్డినేటర్ డాక్టర్ రవిశేఖర్ రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : ఉన్నత విద్యావంతుడు ఆర్కిటెక్ ఇంజనీరింగ్ విద్యాభ్యాసంలో ప్రథమ శ్రేణిలో పూర్తి చేసిన నవీన్ యాదవ్‌పై కెటిఆర్ చేసిన వ్యాఖ్యల పట్ల ఏఐసిసి జాతీయ కో–ఆర్డినేటర్ డాక్టర్ పివి రవిశేఖర్‌రెడ్డి తీవ్ర అభ్యంతరము వ్యక్తం చేశారు. ఎర్రగడ్డ లక్ష్మి కాంప్లెక్స్ వద్ద ఎమ్మెల్సీ దండే విఠల్‌తో కలసి మాట్లాడుతూ కెటిఆర్ మతి భ్రమించి మాట్లాడుతున్నాడని నవీన్‌పై ఎక్కడ రౌడీ షీట్ వుందో చూపించాలని అన్నారు. కనీస విద్యార్హత లేని వ్యక్తిని నిలబెట్టారని ఎవరైనా అప్లికేషన్ ఇస్తే అప్లికేషన్‌ను కూడా చదవలేని పరిస్థితిలో అభ్యర్థిని నిలబెట్టి సానుభూతి ఓట్లతో గెలువాలని అనుకుంటున్నారని అన్నారు. జూబ్లిహిల్స్ ప్రజలు వివేకవంతులని వారు చేసే జిమ్మిక్కులను నమ్మరని డాక్టర్ రవి శేఖర్‌రెడ్డి అన్నారు. కేటీఆర్‌కు ఓటమి భయం పట్టుకుందని ఇకపైనా నవీన్ యాదవ్ అవాకులు చెవాకులు మాట్లాడటం మానుకోవాలని లేదంటే రాబోవు రోజుల్లో ప్రజలే బుద్ధి చెపుతారని డాక్టర్ రవిశేఖర్ రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు.

# విద్యుత్ వినియోగదారులకు సంతృప్తికర సేవలు అందించాలి

## కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్




మియాపూర్,మేజర్ న్యూస్ : వివిధ సేవల కోసం వచ్చే వినియోగదారులతో మర్యాదపూర్వకంగా మెలగాలని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. సోమవారం విద్యుత్ శాఖ వినియోగదారుల దినోత్సవం మియాపూర్ డివిజన్ పరిధిలోని టీజీఎస్‌పీడీసీఎల్ సబ్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వివిధ సేవల కోసం తమ వద్దకు వచ్చే వినియోగదారులతో



మర్యాద పూర్వకంగా మెలగాలని సిబ్బందికి, అధికారులకు సూచించారు. విద్యుత్ కోతలపై ముందస్తు సమాచారం ఇవ్వాలని అన్నారు. డివిజన్ లోని పలు కాలనీలలో విద్యుత్ సరఫరా, కొత్త లైన్ ల ఏర్పాటు, కొత్తగా ఏర్పాటు చేయాల్సిన ట్రాన్స్ ఫార్మర్ ల సంఖ్యను పెంచాలని, వినియోగదారులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, విద్యుత్ అధికారులు ఎస్ఈ రవికుమార్, డీఈ జనప్రియ, ఏడీఈ హరికృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులకు ఐవీఎఫ్ అండగా ఉంటుంది





హయత్ నగర్, మేజర్ న్యూస్: ఆర్యవైశ్యులకు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అండగా ఉంటుందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ఐ వి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. సోమవారం ఏపీ ఐవీఎఫ్ అధ్యక్షుడిగా శ్రీనివాసరావు, కార్పొరేషన్ చైర్మన్ గౌరవ అధ్యక్షుడు రాకేష్, ప్రధాన కార్యదర్శి రామ్మోహనరావు, కోశాధికారి సుబ్బారాయులు తదితరులకు నియామక పత్రాలను అందజేశారు.



# కందిమల్లయ్య పల్లెలో బ్రహ్మంగారి నివాసాన్ని పునరుద్ధరించాలి

## ట్యాంక్ బండ్ పై బ్రహ్మంగారి విగ్రహానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించిన విశ్వకర్మ నాయకులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసమాజానికి కుల, మతాలకు అతీతంగా భూత, భవిష్యత్, వర్తమాన కాలాన్ని నిర్దేశం చేసిన మహను భావులు శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి చరిత్ర, వారి చారిత్రాత్మక కట్టడాలు భావితరాలకు ఎంతో అవసరమని అఖిల భారత విశ్వకర్మ మహాసభ ప్రతినిధులు పేర్కొన్నారు. కడప జిల్లా కందిమల్లయ్యపల్లిలో కురిసిన వర్షాలకు బ్రహ్మంగారి నివాసం కూలిపోవడాన్ని గుర్తు చేసుకుంటు అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం ఆదేశాల మేరకు వారు హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ఉన్న బ్రహ్మంగారి విగ్రహానికి పూల మాలలు వేసి నివాల్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో చారిత్రాత్మకమైన, ఆధ్యాత్మిక పురాతన కట్టడం అయిన బ్రహ్మంగారి నివాసాన్ని అన్ని రకాల హంగులతో పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో అడ్లూరి రవీందర్, అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, తాటికొండ శ్రీనివాస్‌చారి, శంకర్, ప్రశాంత్, శ్రీనివాస్‌చారి తదితరులు పాల్గొన్నారు.

## అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్‌ద్వారా క్యాన్సర్ రోగుల సహాయకులకు అన్నదానం చేసిన ఎస్. ముజీబ్‌హుస్సేనీ

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, టిఎన్‌జివోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. ముజీబ్‌హుస్సేనీ ఆధ్వ ర్యంలో ఆదివారం రెడ్‌హిల్స్‌లోని ప్రభుత్వ ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రి ప్రాంగణంలో రోగుల సహాయకులకు ముజీబ్‌హుస్సేనీ ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి, స్వయంగా అన్నంను వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదానం మహాదానమని,మన సాంప్రదాయమని,పేద రోగులు,వారి కుటుంబ సభ్యులకు ఒక పూట భోజనం అందించగలగడంపట్ల ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కురాడి శ్రీనివాస్,సహ అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్,ఉపాధ్యక్షులుబి. శంకర్,సభ్యులు ముఖీమ్ ఖురేషి ,



ఏ.పి.ఆర్.ఓ. మహ్మద్ వహీద్, ఆసుపత్రి యూనిట్ అధ్యక్షులు శివకుమార్ స్వామి,బాలాజీ గోస్వామి,మహ్మద్,చౌష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా

ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072